జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 15 | మే | 2025 • పేజీలు : 4

# బడితెరిచే నాటికి పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందిస్తాం...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 14, ప్రజాజ్యోతి :** పాఠశాల పునః ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో పాఠశాలలకు అందించనున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కొత్తగూడెంలోని జిల్లా పాఠ్యపుస్తక గోడౌన్ ను బుధవారం పరిశీలించిన ఆయన ఇప్పటికే 70 శాతం పాఠ్యపుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయని, మిగిలినవి

మిగతా 2 లో...






# నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత

- ముందస్తు ప్రణాళికతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం
- అభివృద్ధి నిధుల కేటాయింపులో వివక్షకు తావివ్వం
- ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో నియోజకవర్గం ఆదర్శం
- అభివృద్ధి పనుల్లో అవినీతి చోటుచేసుకుంటే ఉపేక్షించం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- రూ: 2 కోట్ల 65 లక్షల విలువచేసే అభివృధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

2 లో...



# విద్యార్థుల నమోదు పెంపుదల లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 14, ప్రజాజ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీనికోసం నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాస్థాయిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్న నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా వృక్షంతర శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం,

మిగతా 2 లో...

# రికవరీ చేసిన 150 మొబైల్ ఫోన్లను బాధితులకు అందసిన జిల్లా ఎస్ పి

**కొత్తగూడెం క్రైమ్, మే 14, ప్రజాజ్యోతి :** జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు. గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న

మిగతా 2 లో...




# భూ అక్రమ దారులకు అండగా కాంగ్రెస్ నాయకులు

- భూ ఆక్రమణల విషయమై మహిళలపై వేధింపులు
- ఉసిగొలుపుతున్న చల్లా వెంకట నారాయణ, తేజావత్ దేవి
- గతంలో పెద్దల సమక్షంలో నిర్ణయించిన వారే నేడు అధికార పార్టీ పేరుతో దందా
- ఎమ్మెల్యే ఆదేశాలను సైతం బేఖాతరు
- విలేకరుల సమావేశంలో బాధితురాలు అలవాల కౌసల్య వెల్లడి
- కొందరి నాయకుల స్వలాభంతో ప్రజాదారణ కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ



2 లో...

## బడితెరిచే నాటికి పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందిస్తాం...

(మొదటి పేజీ తరువాయి...)

ఈనెల 25 లోపు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయని, చేరుకున్న వెంటనే మండలాలకు అక్కడి నుండి పాఠశాలలకు సరఫరా చేస్తామని తెలిపారు. ఈసారి అన్ని రకాల పాఠశాలలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను మండల కేంద్రానికి చేరుస్తామని, అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆయా మండలాల మండల విద్యాశాఖ అధికారి ద్వారా పాఠ్యపుస్తకాలు అందు కోవాలని ఆదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్తకాలు పాఠశాలకు సరఫరా అయ్యే సమయానికి పాఠశాలల్లో అందుబాటులో ఉండి పాఠ్యపుస్తకాలను సంగ్రహించి పాఠశాల పునఃప్రారంభం రోజున ప్రతి విద్యార్థికి అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు పెంపుదల లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

మౌలిక భాష , గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధా ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని దీనిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని, మౌలిక వసతులలో ఏ విధమైన అంతరాలు ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కి తెలియజేస్తే సాధ్యమైనంత వరకు ఏర్పాటు చేయటానికి తప్పనిసరిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులకు ఎవరూ ప్రత్యామ్నాయం కాదని ఉపాధ్యాయులు సర్వశక్తి వంతులని కావున వారంతా ప్రభుత్వ విద్య పరిరక్షణకు తప్పనిసరిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ,1. నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 14, ప్రజాజ్యోతి :** పాల్వంచ నియోజవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబ శివరావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మంచి కంటి నగర్, పాలకోయ తండా, నవభారత్, జగ్గు తండా, గోవర్ధనగిరి కాలనీ, కొమ్ముగూడెం గొల్లగూడెం, సీతా రామపట్నం, ప్రియదర్శిని కాలనీలో రూ: 2 కోట్ల 65 లక్షల నిధులతో సీసీ రోడ్డు లు, సీసీ డ్రైన్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో నియోజవర్గని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాని తెలిపారు. బస్తీలు గ్రామాల అభివృద్ధికి నిధుల కేటాయింపులో వివక్షతకు తావివ్వని నియోజకవర్గంలో ప్రతి బస్తీలో, గ్రామంలో రోడ్లు డ్రైన్ లు నిర్మించి



తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని మొదలైన పనులను పర్యవేక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని, నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని అన్నారు. గడిచిన ఏడాది కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు, పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణపనులు శరవేగం గా జరుగు తున్నాయని తెలిపారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, డీ సుధాకర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు చెరుకూరి శేఖర్, మన్నెం వెంకన్న, వల్లపు యాకయ్య, గౌస్, రెహమాన్, కరీం, అహ్మద్ జానీ, కొత్త సురేష్, బిక్కులాల్, బీబీ సత్య నారాయణ, జకరయ్య, మాజీ సర్పంచ్ భూక్యా విజయ కుమార్, వేములపల్లి రాజశేఖర్, ఆది నారాయణ, రాజేష్, జిలానీ, ఉండేటి శాంతి వర్ధన్, రాందాస్, ఉపేందర్, సిపిఎం జిల్లా నాయకులు అన్నారపు సత్యనారాయణ, దొడ్డ రవి, తులసీ రామ్, కే సత్య, పాల్వంచ సిఐ, ఎస్సై, ఎలక్ట్రికల్ ఏడి ,మిషన్ భగీరథ ఏడీ, పట్టణ మండల ఆర్ ఐ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూ అక్రమ దారులకు అండగా కాంగ్రెస్ నాయకులు

**బూర్గంపహాడ్,మే 14, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం గాంధీనగర్ కాలనీకి చెందిన అలవాల కౌసల్య అనే మహిళ బుధవారం గాంధీనగర్ ప్రాంతంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన స్థలంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులమంటూ చల్లా వెంకట నారాయణ, తేజవత్ దేవి అనే ఇద్దరు వ్యక్తులు ఆక్రమణలు చేపిస్తూ తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సైతం ఇదేవిధంగా చల్లా వెంకట నారాయణ భూమి ఆక్రమణకు ఇతరులను ప్రోత్సహించడం, సాధ్యం కాకపోవడంతో, ఆ భూమిని విక్ర యించాలంటూ తీవ్రంగా ఒత్తిడి చేయడంతో బాధితురాలు మరో గత్యంతరం లేక ఇంటి స్థలం మధ్యలో నుండి కొంత భూమిని అమ్ము కున్నామని తెలిపారు. ఆ రోజు పెద్దల సమక్షంలో నిర్ణయించిన అదే వ్యక్తి చల్లా వెంకటనారాయణ ఆ భూమికి రెండు వైపులా అలవాల కౌసల్య స్థలమేనని రూ.100 బాండ్ పేపర్ పై వ్రాసి ఇచ్చారు. కాగా ప్రస్తుతం ఆ బాండ్ పేపరు లో రాసినదానికి నాకు సంబంధం లేదంటూ మాట మార్చి మళ్లీ అడ్డం తిరుగుతున్నారని బాధితురాలు వాపోయింది. గత నెల రోజులుగా ప్రభుత్వ అధికారులు, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయాలకు వెళ్లి ఫిర్యాదు చేశామని వారు సైతం అక్రమ కట్టడాలు నిలిపివేయాలని, ఇరు పక్షాల డాక్యుమెంట్లను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించి నప్పటికీ చల్లా వెంకటనారాయణ, తేజావత్ దేవి ఆక్రమణ దారులను ప్రోత్సహిస్తూ అక్రమ నిర్మాణాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. తాము మహిళలమని చూడకుండా కొందరు వ్యక్తులకు మద్యం తాగించి రాత్రి సమయాల్లో తగాదాలకు పంపుతున్నారని కన్నీరు పెట్టుకున్నారు. ఈ విధంగా పూటకో మాట మార్చుతూ ప్రజలను నానా హింస పెడుతున్నారని, ఎమ్మెల్యే , రెవెన్యూ అధికారుల మాటలను సైతం లెక్క చేయకుండా భూమి ఆక్రమణలకు సహకరించడమే కాకుండా, వేధింపులకు గురి చేస్తున్నారని కన్నీరు మున్నీరయ్యారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం దృష్టిసారించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ విషయంలో తమను ఇబ్బందులకు గురిచేస్తున్న చల్లా వెంకటనారాయణ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య శరణమని విలపించారు.

# రికవరీ చేసిన 150 మొబైల్ ఫోన్లను బాధితులకు అందసిన జిల్లా ఎస్ పి

(మొదటి పేజీ తరువాయి...)

150 మంది భాధితులకు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అందజేశారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. గడిచిన ఐదు నెలల వ్యవధిలో 743 మొబైల్ ఫోన్లను కనిపెట్టి భాధితులకు అందజేయడం జరిగిందని అన్నారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు. ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించి వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎస్పి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటి సెల్ ఇంచార్జి సిఐ రాము, ఎస్సై సురేష్, ఐటి సెల్ సభ్యులు నవీన్, నరేష్, మహేష్, నరేన్ పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు





**ఇల్లందు, మే 13, ప్రజాజ్యోతి :** ఇల్లందు వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవికిరణ్ జన్మదిన వేడుకలను బుధవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ హరిహర క్షేత్రంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, గోవులకు పూజా, గోగ్రాసం అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, పరిశుద్ధ కార్మికులకు పాలు, పండ్లు, బ్రెడ్ అందజేశారు. అదేవిధంగా కటకం సెలెక్షన్స్ నందు బాటసారులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేశారు. ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలికకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనంతరం స్థానిక జగదాంబ సెంటర్ లోని శ్రీ ఆదిత్య సాయి ఎంటర్ప్రైజెస్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ లో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా మండల, పట్టణ, యువజన, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దుటూరు నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, అను, పల్లెర్ల చంద్రశేఖర్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజులు మాట్లాడుతూ ఇల్లందు వాసవి క్లబ్ చరిత్రలోనే అతి చిన్న వయసులో అధ్యక్ష పదవిని స్వీకరించి మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సభ్యులను కలుపుకుపోతూ మంచి మంచి సేవ కార్యక్రమాలను చేస్తున్నారని ప్రశంసించారు. అధ్యక్షునిగా ఎన్నికైన నాటినుండి అలుపెరగని ఉత్సాహంతో ఇంటర్నేషనల్ లెవల్ లో మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. సేవే లక్ష్యంగా అన్ని వర్గాలకు క్లబ్ తరుపున సేవా చేస్తున్న యువ నాయకుడు ముమ్ముందు మంచి పదవులు అధిరోహించి ఉత్తమ సేవ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆఫీసర్ సైఫా రాజశేఖర్, ఆర్యవైశ్య మహాసభ లీగల్ సెల్ అడ్వైజర్ తాటిపల్లి సుబ్బా రావు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు పసుమర్తి వాసు, వాసవి క్లబ్ గౌరవ సలహాదారులు కటకం పెద్ద సత్య నారాయణ, ఆర్యవైశ్య మహా సభ, వాసవి క్లబ్ సభ్యులు కటకం చిన్న సత్య నారాయణ, రామిడి శంకర్, గ్రంధసిరి నరేందర్, కటకం కృష్ణార్జునరావు, కటకం సుమన్, ఎలుగురి శ్రీనివాస్, కటకం ప్రసాద్, మామిడాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి పట్టణ కమిటీ ఎన్నిక





**ఇల్లందు, మే 13, ప్రజాజ్యోతి :** ఇల్లందు పట్టణ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీని బుధవా రం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఇమామ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పట్టణ అధ్యక్షునిగా పాలముల బాలకృష్ణ, ఉపాధ్యక్షునిగా దాసరి గోపాల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యద ర్శిగా దేశావత్ శ్రీహరిని ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీకి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని తెలంగాణలో బలోపేతం జరుగుతుందన్నారు. టిడిపి తెలంగాణలో తిరుగులేని పార్టీగా నిలిచిపోతుందన్నారు. ప్రతి కార్యకర్తను కలుపుకుపోయి ప్రజా సమస్యలపై తెలుగు దేశం తరపున పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు శ్యామ్ తివారి, అయ్యోరి నాగరాజు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల ఐక్యతకు రక్షణ సువార్త సభ

- మండల పాస్టర్ల ఫెలోషిప్ సహకారంతో సభలో నిర్వహణ
- ఆత్మీయ దైవజనులు బ్రదర్ సంతోష్ రెడ్డిచే రక్షణ ప్రసంగం

**ఆళ్ళపల్లి.మే14.ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా నిర్వహిస్తున్న క్రైస్తవుల ఐక్యత రక్షణ సువార్త సభలను మూడు రోజులపాటుగా, మండల పాస్టర్ల ఫెలోషిప్ సహకారంతో నిర్వహించడం జరుగుతుందని, మండల డివైన్ వర్డ్ బృందం తెలిపారు. ఈ సువార్త సభలకు ముఖ్యఅతిథులుగా, ఈవెన్ మినిస్ట్రీస్ రాజమండ్రి దైవ ప్రసంగికులు బ్రదర్ సిహెచ్ సంతోష్ రెడ్డి పాల్గొని, క్రైస్తవ భక్తులకు, ఆధ్యాత్మిక సందేశం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సభలు మే13 నుండి 15 వరకు ఆళ్ళపల్లి మండలంలో నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ఈ క్రైస్తవుల ఐక్యత రక్షణ సువార్త సభలకు మండల వ్యాప్తంగా పలు చర్చిల్లోని క్రైస్తవ భక్తులు వేలాదిమంది పాల్గొని దేవుని దీవెనలు పొందడం అభినందనీయం అన్నారు. రాజమండ్రి పట్టణ ప్రాంతం నుండి, ఆధ్యాత్మిక దైవ ప్రసంగీకులు, పవిత్ర ఆత్మ, అభిషేక, స్వస్థత వరములు, కలిగిన బ్రదర్ సంతోష్ రెడ్డి మూడు రోజులపాటు ఎంతో ఉత్సాహంతో క్రైస్తవ భక్తులకు విశ్వాసాన్ని నింపారు. ఏదేమైనప్పటికీ ఏసుప్రభు సర్వలోకానికి సువార్తను ప్రకటించు నానుడితో క్రైస్తవ భక్తులు, ప్రవక్తలు, ప్రసంగీకులు, పాస్టర్లు పలు ప్రాంతాలకు వెళ్లి, చెడు వ్యసనాల నుండి, విడిపించడం మనిషిలోని మనసును మార్చడమే క్రైస్తవుల ప్రబోధకుల లక్ష్యమని అభివర్ణించారు.



## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు

- అర్హులైన పేద వారికి ఇల్లు మంజూరు చేయాలి
- బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్



**కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 14, ప్రజాజ్యోతి :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలకు సంబంధం లేకుండా, మాజీ కౌన్సిలర్లు, అధికార పార్టీ నాయకులకు సంబంధించిన వారు అర్హులు కాని వారికి ఇళ్లు మంజూరు చేశారని, ఎంపిక విషయాలలో భారీగా అవకతవకలు జరిగాయని భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ అన్నారు. మంగ ళవారం కొత్తగూడెం మున్సిపాలిటీ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయాలలో ప్రభుత్వ అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొడుగు శ్రీధర్ యాదవ్, గూడ విజయ, గుంపుల మహేష్, రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

## నిర్మాణ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలి



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** కేటీపిఎస్ అరవదశ నిర్మాణం లో పని చేసిన తమకు ఉద్యోగాలు ఇవ్వాలని, కేటీపిఎస్ ఎదుట నిర్మాణ కార్మికులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు బుధవారం 50 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ టీఎస్ జెన్ కో తమకు ఉద్యోగాలు ఇచ్చే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు పార్టీ నాయకులతో కలిసి జెన్కో సీఎండీ ని కలుస్థామన్నారు. ఈ సమావేశం లో రాంబాయి, దశమ్మ, నీల, ద్వాలీ, మంగ, బాలు, రజనీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యా సంవత్సరంలో పైరవీల ద్వారా జరిగిన వర్క్ అడ్జస్ట్మెంట్ బదిలీలు రద్దు చేయాలి

- టీఎస్ యుటిఎఫ్



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 14, ప్రజా జ్యోతి :** రాబోయే విద్యా సంవత్సరంలో పైరవీల ద్వారా జరిగిన డిప్యూటేషన్లను రద్దు చేయలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ నాయకులు బుధవారం కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెం పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అవసరమైన పక్షంలో రేష్మలైజేషన్ నిబంధనల ప్రకారం వర్క్ అడ్జస్ట్మెంట్ చేయాలని , అదే మండలంలో లేదా వారిపని చేసే మండలానికి పక్క మండలంలో కానీ వర్క్ అడ్జస్ట్ చేయాలని, అంతేకానీ పైరవీల ద్వారా వారి నివాస స్థలానికి దగ్గర ప్రాంతానికి డిప్యూటేషన్ చేయరాదని అన్నారు. వర్క్ అడ్జస్ట్మెంట్లు పిల్లల సంఖ్య కనుగుణంగా మాత్రమే ఉండాలని, వినతి పత్రం లో కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి SK. పాష, అశ్వాపురం మండల ఉపాధ్యక్షులు మంగీలాల్ పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం, మే 14 ,ప్రజాజ్యోతి :** కొత్తగూడెం పట్టణ పరిధిలోని విజయ విఘ్నేశ్వర దేవాలయంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఆలయంలో అన్నదానం నిర్వహించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నిర్విరామంగా కొనసాగిస్తున్న సభ్యులు సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర భక్త బృందం కొదుమూరి. శ్రీనివాసరావు, అయిత.ప్రకాశ్, శ్రీను, అనూప్ ఖండేల్ వాల్, నుకల ప్రవీణ్, ఉజయప్రకాష్, బొబ్బాల. వెంకట్ యాదవ్, బొల్లం.ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టండి

- కార్యకర్తల అభిష్టం మేరకే మండల అధ్యక్షులు ఎన్నిక...టీడీపీ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ ఇంఛార్జి వాసిరెడ్డి రఘునాథం
- వాయిదా పడ్డ టిడిపి మండల కమిటీ ఎన్నిక




**ములకలపల్లి, మే 14, ప్రజాజ్యోతి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నాటికి బూత్ లెవల్ కమిటీ, గ్రామకమిటీలు, పూర్తి చేసి గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని టిడిపి ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ ఇంఛార్జి వాసిరెడ్డి రఘునాథం పార్టీ శ్రేణులకు సూచించారు. బుధవారం మండలం లోని రాజుపేట గ్రామంలో జరిగిన తెలుగుదేశం ములకలపల్లి మండల కమిటీ ఎన్నిక నిర్వహణకు అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జ్ చెరుకూరి చలపతిరావు, నియోజకవర్గ ఇంఛార్జ్ కట్రం స్వామిదొరతో కలసి ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో కొంతమంది టిడిపి నాయకులు మాజీ మండల అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య పేరును ప్రతిపాదించగా, బూత్ స్థాయి, గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసిన తరువాత మండల కమిటీ ఎన్నికలు నిర్వహించాలని మరికొంత మంది సీనియర్ నాయకులు ఆయన దృష్టికి తీసుకువెల్లినట్లు సమాచారం. కార్యకర్తల సూచన మేరకు, గ్రామస్థాయిలో కమిటీలు పూర్తయ్యే వరకు మండల కమిటీ వాయిదా వేసి, గ్రామస్థాయిలో కమిటీలను బలోపేతం చేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ప్రతి గ్రామంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలంగా ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్త నాయకుడితో సమానమేనని, అందుకు గత చరిత్రను మననం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య, కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట మండల అధ్యక్షుడు నార్లపాటి శ్రీనివాసరావు, నాయకులు కిసరి లక్ష్మణరావు, గంగిశెట్టి సత్యనారాయణ, ఎండి జబ్బార్, కనకం వెంకటేశ్వర్లు, బిక్కుమల్ల సుధాకర్, కె దుర్గాప్రసాద్, కిసరి శ్రీను, రాములు, బక్కులు, మిరియాల శంకర్రావు, ఓట్ల కొండలరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 14, ప్రజా జ్యోతి :** సేకరణలో ఎవరైనా వారి విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ హెచ్చరించారు. చండ్రుగొండ, పాల్వంచ మండలాల్లో ధాన్యం సేకరణలో వచ్చిన ఫిర్యాదులపై బుధవారం విచారణ జరిపి పాల్వంచ మండలం సోమల గూడెం, చండ్రుగొండ మండలం తుంగారం పి ఎ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలను సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఎటువంటి నిర్లక్ష్యం లేదా పొరపాట్లు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వారిపై కూడా చర్యలు చేపడతామన్నారు.

# తెలుగుదేశం పార్టీ నూతన మండల కమిటీలు ఏర్పాటు

- స్థానిక సంస్థల ఎన్నికల బరిలో టిడిపి : కట్రం స్వామి దొర





**అన్నపురెడ్డిపల్లి,మే14,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల అంకమ్మ తల్లి గుడి సత్రంలో అశ్వరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కట్రం స్వామి నేతృత్వంలో కమిటీల సమావేశం జరిగినది.బుధవారం నూతన మండల కమిటీ ఎన్నికలో భాగంగా ప్రస్తుతం మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్న పానుగంటి రామారావు నీ మరోసారి మండల పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కట్రం స్వామి దొర మాట్లాడుతూ.. ఎక్కడ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు అధైర్య పడాల్సిన పని లేదన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల బరిలో అశ్వారావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని విజయాన్ని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. అలాగే గ్రామ కమిటీల ప్రతిపాదన ఆయా గ్రామాల్లో నాయకుల అనుకూలతలను బట్టి నూతన గ్రామస్థాయి కార్యవర్గాలను కూడా ప్రతిపాదన చేయడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు వాసు రెడ్డి రామనాథం, అశ్వారావుపేట నియోజకవర్గ పరిశీలకులు చెరుకూరి చలపతిరావు, టిడిపి మండల అధ్యక్షులు పానుగంటి రామారావు, ప్రధాన కార్యదర్శి కుంజా వెంకట్ దొర, టిడిపి కార్యకర్తలు జవాజి భద్రం, షేక్ సుభాని, ఉకే చంటి, పోతురాజు తిరుపతిరావు, పుల్లయ్య, బొద్దుపువ్వు అంజి, కొండేటి విజయ్, మల్లెల స్వామి, మిరియాల కృష్ణ, ఎస్.కె లాల మధు, ఎర్ర లాల మధు, మడ్డి వెంకటేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆవులు తరలిస్తున్న ట్రాలీ బోల్తా





**భద్రాచలం, మే 14(ప్రజాజ్యోతి ):** దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక నుంచి అక్రమంగా ఆవులను తరలిస్తున్న ట్రాలీ ఆటో బోల్తా కొట్టిన సంఘటన భద్రాచలంలోని కరకట్ట వద్ద బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తూరుబాక నుంచి ట్రాలీ ఆటోలో ఆవులను ఎక్కించుకుని గుట్టుచప్పుడు కాకుండా చెక్పోస్టు దాటి వెళ్లేందు కు కరకట్టపై వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాలీ ఆటో బోల్తా పడింది. ఈ సంఘట నలో ట్రాలీలో ఉన్న ఆవులు కిందపడిపోవడంతో రెండు ఆవులు మృతి చెందగా మరో నాలుగు ఆవులకు తీవ్రగాయాలయ్యాయి. ఈ సమాచారం అందు కున్న సీఐ నాగరాజు తన సిబ్బందితో అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. అయితే అప్పటికే ట్రాలీ ఆటోను అక్కడ వదిలి పరారవ్వడంతో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భద్రాచలం నియోజకవర్గాన్ని ఎస్సీ నియోజక వర్గం గా మార్చాలి

**భద్రాచలం టౌన్, మే 14, ప్రజాజ్యోతి :** భద్రాచలం నియోజక వర్గాన్ని ఎస్సీ నియోజక వర్గంగా మార్చాలని మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ డిమాండ్ చేశారు. బుధవారం మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడి సుమారు 10 సంవత్సరాలు కావస్తుందని, జిల్లాలో ఒక్క ఎస్సీ నియోజక వర్గం కూడా లేదని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సీ నియోజక వర్గాలు ఉన్నాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలు ఎస్సీ నియోకవర్గంగా ఉన్నాయని, దానిని ఆధారంగా చేసుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్సీలు అధికంగా ఉన్న భద్రాచలం నియోజకవర్గాన్ని కూడా ఎస్సీ నియోజకవర్గంగా గుర్తించి ఎస్సీ అభ్యర్థులు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ ల అభివృద్ధి ని దృష్టిలో పెట్టుకొని భద్రాచలం నియోజకవర్గంలోని ఎస్సీలకు న్యాయం చేసే విధంగా భద్రాచలాన్ని ఎస్సి నియోజక వర్గంగా ఏర్పాటు చేయాలని అల్లాడి పౌల్ రాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో దేగల శివ, వంశీ, నానిబాబు, శాంతయ్య, ఏసు, సామ్యేలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత ప్రభుత్వంలో రైతుల అభివృద్ధి అస్తవ్యస్తం

- కాంగ్రెస్ పాలనలో రైతుల జీవనం దుర్భరం
- సన్నవడ్ల బోనస్ కాంగ్రెస్ బోగస్
- 19 నెలలు గడుస్తున్న ఆరు గ్యారంటీలో పథకాలు అసంపూర్ణం
- బీఆర్ఎస్ నాయకులు కోఆపరేట్ డైరెక్టర్ సాంబశివరావు




**ఆళ్ళపల్లి.మే14.ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సన్నవడ్ల బోనస్ అంతా బోగస్సేనని, రైతుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని, హస్తం ప్రభుత్వంలో రైతుల జీవితాలు దుర్భరంగా మారిందని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కో-ఆపరేటివ్ డైరెక్టర్ ఈసం సాంబశివరావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా ఇవ్వక పోవడం, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేయకుండా, రైతుల శ్రమను గుర్తించకుండా, చేతులెత్తేసి విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 06 గ్యారెంటీల హామీలు, 420 వాగ్దానాలను అమ లుకు నోచుకోకుండా, ప్రభుత్వం ఖజానా ఖాళీ అయిందని, ఎక్కడికి వెళ్లిన ఫ్యాక్టరీలు పెట్టేందుకు రావడంలేదని, గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలను చెల్లిస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎప్పుడు ప్రజలు క్షమించరని, ప్రజలకు చేసిన అన్యాయంతో ఇక ఎప్పుడూ, ఎన్నడు మరువరని గుర్తు చేశారు. రైతులకు సకాలంలో అందాల్సిన పథకాలు ఆకాశానికి ఎక్కించారని, కాంగ్రెస్ పార్టీ చేసిన అవినీతి అక్రమాలను, వారి వారి లోపాలను, తప్పులను కప్పిపుచ్చుకునేందుకు, గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు వేయికళ్ళతో ఎదురుచూస్తున్న 4వేల ఆసరా పింఛన్లు అడ్రస్ లేకుండా పోయిందని, పూర్తిస్థాయిలో ఏ పథకం అమలు కాలేదనడంలో ఎలాంటి సందేహం లేకపోలేదు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ద్వారా అందాల్సిన పథకా లు రాకపోవడంతో రైతులు, ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగులు విసిగివేసారి పోయారని మండి పడ్డారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన 6గ్యారంటీ హామీలు నెరవేర్చేవరకు, 15 వేలు రైతుభరోసా ఇచ్చేంతవరకు, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోని రాజీలేని పోరాటాలు, నిరసన కార్యక్రమాలను ఉధృ తంతో చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ సర్కార్ ప్రకటించిన పథకాలన్నీ తుంగలో తొక్కి, పంటలు పండిస్తున్న రైతుల సమస్యలను గంగలో కలిపారని, హామీలన్నీ నీటిమీద రాతలా మారిందని ఆరోపించారు. రాష్ట్ర మంత్రులు, పాలకులు సైతం హామీల అమల్లో రోజుకో మాటా, పూటకో పథకాలకు పలు కొర్రీలతో ఆంక్షలు పెడుతూ, కోతలను విధించారని మండి పడ్డారు. అధికారంలోకి వచ్చిన ఒక్కనెల్లోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామ ని, అధికార గద్దెనెక్కి, 19 నెలలు గడుస్తున్న, హామీలకు అతిగతి లేకపోవడం తో, కాంగ్రెస్ పాలనను చూస్తే ప్రజలకు రైతులకు విస్తుపోయేలా ఉందని ఎద్దేవ చేశారు.